



సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం19, జూన్ 2024 పేజీలు : 4


# "మిషన్"పై నజర్..!

- మిషన్ భగీరథ పథకంలో లోపాలు
- అసలు పరిస్థితులు తెలుసుకునేందుకే సర్వే
- నల్లా కనెక్షన్ సమాచారం, యజమాని వివరాల సేకరణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** మిషన్ భగీరథ పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఈ పథకం నిర్వహణ గ్రామ పంచాయతీలకు అప్పగించగా నీటి సరఫరా లోపభూయిష్టంగా మారింది. లీకేజీల వల్ల కొన్ని చోట్ల స్వచ్ఛమైన నీరు కలుషితమవుతున్నది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మిషన్ భగీరథ పథకం వివరాలు,వాస్తవ స్థితి తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపడుతున్నారు. వారం రోజుల నుంచి ఈ సర్వే సాగుతోంది. యాప్ ద్వారా సమగ్ర వివరాలు సేకరించాక.. ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మిషన్ భగీరథ పథకం ప్రారంభమై అయిదేళ్లయినా క్షేత్ర స్థాయిలో సమస్యలు వెంటాడుతున్నాయి. పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అంతంత మాత్రంగానే సరఫరా అవుతోంది. కొన్ని గ్రామాల్లో నల్లాలు కూడా అమర్చలేదు. పైపులైన్లు, లీకేజీల మరమ్మత్తుల ఖర్చులను గ్రామ పంచాయితీలే భరిస్తున్నాయి. తాగునీటి సరఫరా లేని

మిగతా2 లో..

# చిరుద్యోగి చిల్లర దందా..

- అతని రూటే సప(రే)టు
- అతడు ఆడిందే ఆట.. పాడిందే పాట
- అతడి మాటే కార్యాలయంలో శాసనం



**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్షరం న్యూస్:** పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెతలా మండలంలో ప్రధాన శాఖకు చెందిన చిరుద్యోగి అధికారిని అడ్డుపెట్టుకుని మండలంలో కొనసా గిస్తున్న చిల్లర దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.ఏ కన్ను చూడదని మిడిసి పడుతూ అతను ఆడిందే ఆటగా,పాడిందే పాటగా తన పరిధి దాటి పెద్ద సారును సైతం తలదన్నే రీతిలో సెటిల్మెంట్లు చేస్తూ దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకునే విధంగా కాసులు గడుస్తూ..అక్రమాల ను సక్రమం చేసు కుంటున్నాడు.అతగాడు కొన సాగిస్తున్న చిల్లర దందాలో అక్కడక్కడ పెద్ద సారు పేరు వాడుకోవడం సారుకు ముప్పుని తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొంది.ఉద్యోగి చిన్నవాడైనా అధికార దుర్వినియోగంతో లక్షల రూపాయల వేతనం పొందే ఉద్యోగి వలె విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు.ఆ శాఖలో పై అధి కారులు ఎవరూ చేయలేని సాహసం ఈ చిరు ద్యోగి చేస్తుంటాడని ఇతనిపై ఫిర్యాదులు పలు మార్లు కుప్పలు తెప్పలుగా వెల్లి వెత్తాయి.స్థాని కుడు కావడం చిరుద్యోగికి కలిసొచ్చిన అంశం. మండలంలోని రాజకీయ నాయకులు,ప్రము

మిగతా2 లో..

## వరదల నుండి ప్రజలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలి

- భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటు
- వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్రికల్చర్ డ్రోన్ లను ఉపయోగించండి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఈసారి ప్రయోగాత్మకంగా అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించి, చిక్కుకున్న వారికి రక్షించేందుకు వీలుగా డ్రోన్ ద్వారా తాడును బాధితులకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల

మిగతా2 లో..

# రుతుపవనాలు వచ్చినా.. తప్పని ఎదురుచూపులు

2లో..



- ఎండిన నీటి వనరులు..
- అడుగంటిన భూగర్భ జలాలు
- మట్టిలో పడని విత్తనాలు..
- ఆందోళనలో రైతులు.

ఆదిలోనే హంసపాదు అన్నట్టు తయారైంది తొలకరి సాగు. ఆరుద్ర కార్తె వచ్చినా వరుణ దేవుడు కనికరించక పోవడంతో చినుకు జాడలేదు. రుతు పవనాలు వచ్చాయంటున్నారు తప్పితే నల్లటి మేఘాలు కనిపించటం లేదు. జూన్ మూడు వారాలు గడుస్తున్నప్పటికీ తొలకరి రాకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ఉంటే అతివృష్టి లేదా అనవృష్టి...

ఉంటే అతివృష్టి.. లేదంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది జిల్లాలోని రైతుల పరిస్థితి. ముందుగా కురిసి మురిపించిన వర్షాలు చూసి కొందరు రైతులు విత్తనాలను సిద్ధం చేసుకున్నారు .

● రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ )

# రుతుపవనాలు వచ్చినా తప్పని ఎదురుచూపులు





(మొదటి పేజీ తరువాయి)

అంతా సవ్యంగా సాగుతుందనుకున్న సమయంలో వరుణుడు మొహం చాటేశాడు. వర్షాకాలం ప్రారంభమై 12 రోజులు గడుస్తున్నా చినుకుజాడ లేదు. ఇప్పటికే పనులు మొదలు పెట్టిన, సాగుకు సిద్ధమవుతున్న రైతులు వర్షాలు కురవకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

**పంట నష్టం వాటిల్లే ప్రమాదం**

మండలంలో మూడూ రోజుల క్రితం వర్షం పడటంతో రైతులు అదరబాదరగా తొందర పాటు పడి ఖరీదైన ఎరువులు, విత్తనాలు కోనుగోలు చేసి విత్తేశారు. ప్రస్తుతం విత్తిన నాటి నుండి నేటి వరకు వర్షాలు పడక పోవడంతో పెట్టుబడి నష్టం వాటిల్లే ప్రమాదం చోటు చేసుకుందని రైతులు బాద పడుతున్నారు. ఎప్పడికి రైతులకు ప్రకృతి వింతగా ప్రవర్తిస్తు అవసరం ఉన్నప్పుడు వర్షాలు పడవు కానీ అనవసరం ఉన్నప్పుడు వర్షాలు పడటం ప్రతిఏటా సహజంగా మారింది.

ప్రతి ఏడాది ఇదే నెలలో పత్తి విత్తనాలు పెట్టేవాళ్లం. ఈ ఏడాది కూడా అదే ఆశతో విత్తనాలు విత్తాం. దేవుడు కూడా రైతులను కనికరిస్తలేదు. దిగుబడి కోసం ముందే పంట వేస్తే వాన దేవుడు కరుణిస్తలేదు. రైతును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చివరకు ఆ దేవుడు కూడా చిన్నచూపు చూస్తుండు. వర్షాలు లేకపోవడం వల్ల విత్తనాలు మొలకెత్తడం లేదు. నీళ్లు లేక నష్టపోతున్నాం. ఈ ఏడాది భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెప్పిన మాటలు నమ్మి పంట వేశాం. ఇప్పుడేమో నీళ్లు లేక ఇబ్బంది అవుతోంది."

""- రైతులు"".

**ముస్తాబాద్ మండలంలో..**

సాధరణ సాగు కింద 27200 ఎకరాల సాగు అవుతుంది అని అంచనా సాగు 22500 ఎకరాలలో సాగు బడి చేస్తారని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రత్తి 550ఎకరాల్లో సాగు చేస్తే వర్షాలు పడక కేవలం 55 ఎకరాల్లో ప్రత్తి పెట్టడం గమనార్గం కంది 300ఎకరాలలో, ఇతరా పంటలు 820 ఎకరాలలో సాగు ఉంటుంది కానీ వర్షభావ పరిస్థితుల వలన పంటలు వేయలేక ఒక వైపు వేసిన పంటలు మొలకత్తు తాయో లేవో అని మొలకత్తిన వి ఎండి పోతయేమో అని ఆందోళన చెందుతున్నారు .

# "మిషన్"పై నజర్..!

(మొదటి పేజీ తరువాయి)



ఆవాసాలు, ప్రాంతాలు, ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుంది. వాస్తవానికి మిషన్ భగీరథ పథకంలో ప్రస్తుతం అనేక సమస్యలు ఏర్పడ్డాయి. పైపులైన్ పనులు, లీకేజీ మరమ్మత్తుల పనులు అస్తవ్యస్తంగా మారాయి. కుళాయిల ద్వారా ఇంటింటికీ సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని గుర్తించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**సర్వే సాగుతోంది ఇలా..**

భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పది రోజుల పాటు ఇంటింటి సర్వే చేపడుతున్నారు. సర్వేలో మిషన్ భగీరథ అధికారులకు భాగస్వామ్యం కల్పించలేదు. వారిని పక్కకు పెట్టి ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ కార్యదర్శులు, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి, వారికి శిక్షణ ఇచ్చి సర్వే కు పంపించారు. వారు ప్రతీ రోజు 25 నుంచి 30 ఇళ్లను సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వేలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఉందా...?,నీళ్లు వస్తున్నాయా...?, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి.100 లీటర్లు వస్తున్నాయా..? వచ్చే నీళ్లు మిషన్ భగీరథ నీళ్లా...? స్థానిక బోరు బావుల నీళ్లా..? తదితర వివరాలు తెలుసుకుంటున్నారు. అలాగే యజమాని పేరు, ఆధార్, సెల్ నెంబర్లతో కలిపి యాప్ లో నమోదు చేస్తున్నారు. యజమాని ఫోటో, ఇంటితో పాటు, నల్లా ఫొటో కూడా తీసి అప్లోడ్ చేస్తున్నారు. ఆ తర్వాత యజమాని సెల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే ధ్రువీకరణ పూర్తవుతుంది.

**సర్వేలో మిశ్రమ స్పందన..**

ఇంటింటా సర్వేకు వెళ్లిన సర్వే అధికారులకు ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. నీళ్లు రావడం లేదని కొందరు, వచ్చినా కొద్దిగానే వస్తున్నాయని మరి కొందరు చెబుతున్నారు. ఇంకొందరు మిషన్ భగీరథ కనెక్షన్ ఉన్నా, స్థానికంగా ఉన్న బోర్లు, బావుల ద్వారానే నీరు సరఫరా అవుతోందని అంటున్నారు. కొన్ని సందర్భాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఎప్పుడో కానీ నీటిని వదలం లేదని చెప్పుకొస్తున్నారు. అయితే, కొన్ని చోట్ల అధికారులు అంతా బాగుందని నమోదు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని గ్రామాల్లో కొత్త కాలనీలకు స్థానిక (ఆర్డబ్ల్యూఎస్) పథకాల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా, సాఫీగా నీటి సరఫరా అని నమోదు చేస్తున్నారు.

# చిరుద్యోగి చిల్లర దందా..

(మొదటి పేజీ తరువాయి)

ఖులు,ధనికులు,బడా బాబులు సైతం వారి పనులకు ఉన్నతాధికారి కంటే ఇత గాడిపైనే నమ్మకం పెట్టుకుని ఆశ్రయిస్తుంటారు.దొడ్డిదారి పనుల నుండి మొదలుపెట్టి అధికారి సైతం చేయలేని పనిని చిరుద్యోగి చిటికలో చేయగల బలరాముడని మండల వ్యాప్తంగా పేరు పొందాడు.అతడు తలుచుకుంటే సునిశిత పరిశీలన చేయగల అధికారులు సైతం కనిపెట్టలేని విధంగా పని ముగించడంలో సిద్ధహస్తుడనే పేరు చిరుద్యోగికి ఉంది.మండ లానికి ఏ అధికారి వచ్చినా మచ్చిక చేసుకొని ప్రలోభాలకు గురిచేసి పెత్తనం సాగిస్తూ పబ్బం గడుపు కుంటాడని ఆరోపణలు ఉన్నాయి. అతడి ప్రలోభాలకు లొంగిన అధికారులు చిరుద్యోగి వైపే మొగ్గు చూపుతారని తోటి ఉద్యోగులు సైతం చర్చించుకుంటారు.ఎంతటి వారైనా చిరు ఉద్యోగి సేవలకు ఫిదా కావా ల్సిందే.చేతికి మట్టి అంటకుండా,మూడో కంటికి తెలియకుండా పని ముగించడంలో చిరు ద్యోగిది అందెవేసిన చేయని అధికారుల నమ్మకం.అధి కారుల అనుగ్రహాన్ని పొంది అతడి మాటే శాస నంగా విధులను కొనసాగిస్తున్నాడు.గతంలో గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తించిన ఇతగాడు ఆ శాఖపై పూర్తి పట్టు సాధించాడు.గత ప్రభుత్వం ఆ శాఖలో అవినీతి ఎక్కువైందని ప్రక్షాళన చేసి అందులో పని చేస్తున్న ఉద్యోగు లను ఇతర శాఖలకు సర్దుబాటు చేసింది. ప్రభుత్వ నిర్ణయం చిరుద్యోగికి రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు అయింది.గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వారికి విద్యా ర్హతను బట్టి ఉద్యో గోన్నతి కల్పించింది.అరకొర చదువుతో నానా అగచాట్లు పడి డిగ్రీ పట్టాను పొందిన అతగాడికి ఇటీవల అదే కార్యాలయంలో సహాయాధికా రిగా ఉద్యోగన్నతి లభించింది.దీన్ని అదునుగా భావించిన చిరుద్యోగి పెద్ద సారును సైతం తల దన్నే విధంగా తన దందా కొనసాగి స్తుండటం మండల వ్యాప్తంగా చర్చ నీయాంశ మైంది. మండలంలో చీమ చిటుక్కుమన్న ఇతగాడికి తెలియాల్సిందే.ఇటీవల నల్ల మట్టి,కంకర,ఇసుక అక్రమ రవాణా దందా మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున కొనసాగుతుంది.చిరుద్యోగి పెద్ద సారుకు దగ్గరగా మెలుగుతూ మండలంలో జరుగుతున్న మట్టి,కంకర,ఇసుక,అక్రమ రవాణా దందాలో కాసులు గడిస్తున్నట్లు సమాచారం.తన చుట్టు పక్కల గ్రామాల్లో అక్రమార్కులు ఇసుక,కంకర, మట్టి తోలకాలు చిరుద్యోగికి తెలియకుండా మొదలు పెడితే పెద్ద సారు పేరు వాడి కుదిరితే కాసులు లేకుంటే కేసులని భయపెడుతున్నాడని అక్రమార్కులు భయభ్రాంతులకు గురౌతు న్నారు.అధికార దుర్విని యోగానికి పాల్ప డుతూ...తన స్వగ్రామం చుట్టు పక్కల చేల ల్లోని నల్ల మట్టిని ఎటువంటి అను మతులు లేకుండా వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా తన సొంత బీడు భూముల్లోకి తరలించినట్లు సమా చారం.నల్ల మట్టిని తరలించిన టిప్పర్లను దగ్గర లోని ఇసుక ర్యాంపుల కాంట్రాక్టర్ల వద్ద పెద్దసారు పేరు వాడుకున్నాడని తెలుస్తోంది.నల్ల మట్టి పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మండల సరిహద్దులు దాటించాడని ప్రచారం జరుగు తుంది.కంచె చేను మేసి నట్లుగా ఇతగాడు సాగిస్తున్న చిల్లర దందా పెద్దసారుకు తెలిసి జరుగు తుందా?తెలియ కుండా జరుగుతుందా?అనే చర్చ జరుగుతుంది.చిరుద్యోగి కొనసాగి స్తున్న తెరవనక దందాని పెద్ద సారు కట్టడి చేయకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.చిరుద్యోగి విషయంలో అధికారుల స్పందన ఏ విధంగా ఉంటుందో నని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## వరదల నుండి ప్రజలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని, వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి. పాటిల్ మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 18 అక్షరం న్యూస్:** ఆదివారం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ కు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీట్ పరీక్షని రద్దు చేయాలి

**- కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**
**- ప్రధాని మోడీ దేశా విద్యార్థుల కి క్షమాపణ చెప్పాలి**
**- పివైయల్ జిల్లా కార్యదర్శి సి హెచ్ గణేష్ డిమాండ్**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 18/అక్షరం న్యూస్:** నీట్ పరీక్ష లో జరిగిన పేపర్ లికేజీ కారణంగా దేశం లో వైద్య విద్యార్థుల పరిస్థితి దయానియంగా మారింది అని, ఆర్థికంగా పేద, మధ్య తరగతి కి చెందిన కుటుంబాలు తమ పిల్లలను లక్షల పీజులు కట్టి కోచింగ్ తీసుకొని కష్టపడి చదివి పరీక్షలు రాయగ,అసమర్థ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేపర్ లికేజీ వలన లక్షల విద్యార్థుల భవిష్యత్తు ఆగం అయిందని ప్రగతిశీల యువజన సంఘం (పివైయల) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సి హెచ్ గణేష్ ఆవేదన వ్యక్తం చేశారుతక్షణమే నీట్ ని రద్దు చేసి, వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలనీ, కెంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ, మోడీ దేశా ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొత్తం ఆల్ ఇండియా ర్యాంకు 67 మంది సాధిస్తే,అందులో 8మంది విద్యార్థులు ఒకే కేంద్రంలోని ఒకే రూములో ఉన్న విద్యార్థులే కావడం ఇది నీట్ చరిత్ర లో జరిగిన గొప్ప పేపర్ లికేజీ కుంబకోణం అని, అన్నారు.కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారిందని జరిగిన సంఘటన పట్ల దేశం మొత్తం,వైద్య విద్యార్థులుఆందోళన చెందుతుంటే మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారో ఎవరికీ అర్థం కావడం లేదని, ఈ పేపర్ లికేజీ లో బీహార్ ముఠా లో ఎవరు ఉన్న, చట్టం ప్రకారం కఠినంగా శిక్ష విధించాలని, సిబిఐ విచారణ చేపట్టాలని కోరారు .ఇకనైనా ఎం సెట్ పరీక్షల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వంకు అప్పగించాలని, లేకుంటే వైద్య విద్యార్థుల తో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆఫీస్ లముందు, బీజేపీ ఎంపీ ల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## నేడు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం/తల్లాడ జూన్ 18 (అక్షరంన్యూస్) ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మ తండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి..






**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 18/అక్షరం న్యూస్:** నేటి ఆధునిక యుగంలో గిరిజన యువతీ, యువకులు ఆధునిక సంస్కృతి,సాంప్రదా యాల మోజులో పడి పూర్వీ కుల నుండి జన్మతహా లభించిన సంస్కృతి సాంప్రదాయా లను మరిచి పోతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మండలం లోని కొండాపురం గ్రామంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు అతిథిగా హాజరైన నరసింహమూర్తి మాట్లా డుతూ..గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి-సాంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ఆదివాసి బిడ్డలందరిపై ఉందని అన్నారు.విభిన్న అలవాట్లు,కట్టుబాట్లు గల మన సంస్కృతిని నేటి తరానికి తెలిపే బాధ్యతను గ్రామ పెద్దలు తీసుకోవాలని కోరారు.గిరిజన పండుగలు అంతరించి పోకుండా గ్రామస్తులు ఒకరికొకరు సహకరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డి నేటర్ జి.హనుమంత్,వాజేడు మండల కోఆర్డి నేటర్ కామేష్, యానిమేటర్స్ ఇందిరా,ఉషా రాణి,పద్మ,ప్రశాంత్,నరేష్,గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

# అన్నదానం ఒక పవిత్ర కార్యం...


**- అన్నదానం మహా దానం...**
**- భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి60వ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం...**
**- జితేందర్ కుమార్ అగర్వాల్, రాధా అగర్వాల్..**




**మహబూబాబాద్ /గార్ల /జూన్ 18/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,గార్ల పట్టణ కేంద్రంలో స్థానిక నెహ్రూ విగ్రహ కూడలిలో జితేందర్ అగర్వాల్, రాధా అగర్వాల్ దంపతుల ఆధ్వర్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం,అవధూత చక్రవర్తి గురువు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి వారి షష్టి(60)పూర్తి మహోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జితేందర్ అగర్వాల్, రాధా అగర్వాల్ మాట్లాడు తూ,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టటం అభినంద నీయమన్నారు. అన్నదానం మహాదానమని, అన్నం భుజించి ఇక చాలు అన్న విషయం ఒక అన్న దానంకు మాత్రమే ఉంటుందని పెద్దలు చెబుతుం టారని అన్నారు.వేడుకలను పురస్కరించుకొని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం, అన్నదాన కార్యక్రమాలు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు.అన్నదాత సుఖీభవ అంటూ భుజించిన వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంటు అగర్వాల్, కమల్ అగర్వాల్, పరుచూరి కుటుంబరావు, పగడాల రామారావు, మందనపు భాస్కరరావు, కట్టా రమేష్ పాలేరు వెంకటేశ్వర్లు, శివాజీ, సంగిశెట్టి ప్రభాకర్ తదితరులు వడ్డెన చేశారు. కూడలి ప్రాంతానికి విచ్చేసిన ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో జరుగుతున్న అవినీతిపై ఫోకస్ పెట్టిన సిసిఆర్ సంస్థ....!

**- దేవదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్**
**- మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన సంస్థ సభ్యులు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 18 (అక్షరం న్యూస్):** కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, వరంగల్ జోనల్ సెక్రెటరీ నెవురి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగులపై సిసిఆర్ సంస్థ ఆధ్వర్యంలో తేదీ 14/6/2024న రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. దీనిలో ప్రధానంగా ఆలయంలో పనిచేస్తున్న ఏఈవో గత పది సంవత్సరాలుగా బదిలీ లేకుండా విధులు నిర్వహించడం. తప్పుడు సర్టిఫికెట్స్ సృష్టించి ఏఈఓ గా పనిచేస్తున్నారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. విజిలెన్స్ కేసులు ఉన్నవారిని ఈ ఆలయంలో కొనసాగిస్తున్నారు. వారికి పదోన్నతి ఇచ్చుట ఇలా దేవాలయంలో అక్రమాలకు అడ్డాగా మారింది దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ వారికి సిసిఆర్ సంస్థ తరఫున ఆరోపణ చేసినాము ఆలయ ఉద్యోగుల పైన ఖచ్చితమైన విచారణ చేపట్టగలరని కోరుకుంటు న్నాము.దేవాలయంలో ఇంచుమించుగా పాలు, గోదాములు, టెండర్ ప్రక్రియలకు సంబంధించిన అంశాల పైన రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించబడటం లేదు కావున ఆలయ ఉద్యోగుల పైన సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులు అయిన వారిని కఠినంగా శిక్షించగలరని సిసిఆర్ సంస్థ తరఫున కోరుకుంటున్నాము. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు లేకపోవడం గమనార్హం అని అన్నారు. ఇప్పటికైనా ఆలయ ఉద్యోగులపై తక్షణమే దేవదాయ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు నెవూరి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు, ఈసంపల్లి సంతోష్, కొక్కు గోపాలకృష్ణ, చౌటపల్లి వెంకటేశం పాల్గొన్నారు

